WWW.EPAPER.MAHADAILY.COM
మహా పత్రిక
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
01-12-2024

**107.32 శాతం సమగ్ర సర్వే పూర్తి**

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

2



## ఉత్సాహంగా నారాయణ ప్రీమియర్ లీగ్ పోటీలు



**ఖమ్మం సిటీ, నవంబర్ 30, మహా:** జిల్లా పరిధిలోని నారాయణ విద్యా సంస్థలు సర్దార్ పటేల్ స్టేడియం లో ఎ.జి.ఎం.ఎస్. రాంకీ అధ్యక్షతన "నారాయణ ప్రీమియర్ లీగ్" పోటీలను ఉత్సాహంగా నిర్వహిం చారు. ఈ పోటీల్లో సత్తుపల్లి, పాల్వంచ, ఖమ్మం ప్రాంతాల నారా యణ పాఠశాలలు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఈఓ సోమశేఖర్ శర్మ, డిప్యూటీ ఎస్ఓ సునీల్ కుమార్, శైలజలక్ష్మి పాల్గొని జ్యోతి ప్రజ్వళన చేశారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంపై ప్రజలు ఆగ్రహం



**అశ్వారావుపేట/ములకలపల్లి, నవంబర్ 30, మహా:** ములకలపల్లి మండల కేంద్రంలోని రింగిరెడ్డిపల్లి రోడ్డులో జరిగిన ప్రమాదం లో ఓ మహిళ గాయాలపాల య్యారు. సంగు వెంకన్న ఇంటి వద్ద ఉన్న ఆరె చెట్టు పైన ఉన్న విద్యుత్ తీగలు కొమ్మలకు తగిలి షార్ట్ సర్క్యూట్ ఏర్పడింది. అటుగా వెళుతున్న నరాటి వెంకట లక్ష్మి(30)పై కరెంట్ తీగ పడటంతో ఆమె స్పృహతప్పి కిందపడిపోయింది. స్థానికులు ఈ ప్రమాదాన్ని గమనించి సమ యస్ఫూర్తితో విద్యుత్ తీగను తొలగించి, వెంటనే సీపీఆర్ నిర్వహించారు. ఆమె స్పృహలోకి రావడంతో, మంగపేట పీహెచ్‌సీకి తీసుకెళ్లి ప్రథమ చికిత్స చేయించడ ˇమేకాక, వైద్యుని సూచనతో పాల్వంచ ఏరియా ఆసుపత్రికి తరలించా రు. ఈ ఘటనపై స్థానికులు విద్యుత్ శాఖ నిర్లక్ష్యంపై ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ తీగలు బలహీనంగా ఉండి చెట్ల కొమ్మలు వాటికి తగులుతున్నాయి అని చాలాసార్లు అధికారులకు తెలిపినా కానీ, వారు ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు.

# కల్తీ దందా

- మళ్ళీ కన్నెత్తి చూడని అధికారులు
- సరిహద్దులనుండి ఎగుమతి,దిగుమతి
- లైసెన్స్ లేకుండానే తయారీ, సరఫరా
- ఫిర్యాదులు చేసినా పట్టించుకోని అధికారులు



**ఖమ్మం, నవంబర్ 30, మహా** ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు ఒక్కరోజు ముచ్చటగానే మిగిలిపోయాయి. రాష్ట్ర రాజధాని తర్వాత అత్యంత కలుషితమైన ఆహార పదార్థాల తయారీ అడ్డాగా ఖమ్మం కేంద్రం నిలిచింది. అటువంటి ఈ జిల్లా కేంద్రంపై ఫుడ్ సేఫ్టీ అధికారులు చుట్టం చూపుగా వచ్చిపోయినట్లు అయింది. నగరంలో జరుగుతున్న కల్తీ ఆహార పదార్థాలపై ఫిర్యాదుల మేరకు ఆకస్మిక తనిఖీలు చేపట్టినామని ప్రగల్భాలు పలికిన అధికారులు మరల జిల్లా కేంద్రం వైపు కన్నెత్తి కూడా చూడలేదు. ఉన్నట్లుండిగా జిల్లా కేంద్రంలోని పలు హెూటల్లు, రెస్టారెంట్లు, బేకరీ తదితర వాటిపై అధికారులు దాడులు చేసి ప్రజలు నివ్వరపోయే నిజాలను వెలుగు లోకి తీసుకువచ్చారు. దీంతో సంతోషపడ్డ జిల్లా ప్రజలు ఫిర్యాదుల పరంపరను కొనసాగించారు. జిల్లా ప్రజల నుండి ఫిర్యాదులు వెళ్లినప్పటికీ మళ్లీ జిల్లా వైపు కన్నెత్తి కూడా చూడలేదు. అంతేకాకుండా జిల్లా కేంద్రంలో మామూళ్ల మత్తులో ఫుడ్ సేఫ్టీ అధికారులు ఫిర్యాదులను పట్టించుకునే పరిస్థితిలో కూడా లేరు అనేది జగమెరిగిన సత్యం. జిల్లా అధికా రుల కనుసన్నల్లో కల్తీ వ్యవహారం జరుగుతున్నా తామేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు.

# రైతులు ఖుషి ఖుషి..!

## మరో విడత రెండు లక్షల రుణమాఫీ



**ఖమ్మం, నవంబర్ 30, మహా.** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాదిలోకి లక్షణంగా నాలుగోసారి రుణమాఫీ చేసింది. ఇప్పటివరకు మూడు విడతల్లో రెండు లక్షల రూపాయల లోపు ఉన్న రైతులకు రుణమాఫీ చేయగా, శనివారం నాడు రెండు లక్షల రూపాయల రుణమాఫీని చేసింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 6906 మంది రైతులకు లబ్ధి చేకూరినట్లు అయింది. వీరందరికీ రెండు లక్షల రూపాయల చొప్పున ప్రభుత్వం 1,38.2 కోట్ల రూపాయల నిధులను విడుదల చేసింది. రెండు లక్ష రూపాయలపైగా వివిధ బ్యాంకులు రుణాలు తీసుకున్న రైతుల విషయంపై ప్రభుత్వం ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదు. దీంతో ఆ రైతుల కూడా రుణమాఫీ కోసం ఎదురు చూస్తూనే ఉన్నారు.ఐతే ఖమ్మం జిల్లాల్లో ఇంకా పెద్దసంఖ్యలో రైతులకు రుణ మాఫీ కావాల్సి ఉంది. ప్రభుత్వం 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 9 నాటికి తీసుకున్న రూ.2లక్షలలోపు రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించింది. ఖమ్మం జిల్లాలో 3.75 లక్షల మంది రైతులు రూ.2,400 కోట్ల మేరకు రుణాలు తీసుకుని ఉన్నారు. ఇందులో మూడు విడతలు కలిపి మూడో వంతు రైతులకు మాత్రమే రుణమాఫీ నగదు జమ అయింది. ఖమ్మం జిల్లాలో 1,15,345 మంది రైతులకు సుమారు రూ.772.57 కోట్లు రుణమాఫీ అయినట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. తాజాగా నాలుగో విడతలో జిల్లా వ్యాప్తంగా 6906 మంది రైతులకు రుణమాఫీ అయినట్లు ప్రభుత్వం నివేదిక విడుదల చేసింది. సాంకేతిక కారణాల వల్ల రెండు లక్షల రూపాయల రుణమాఫీ ఆలస్యం అయిందని ప్రభుత్వాలు వెల్లడించాయి. మరి మిగిలిన వారి విషయంపై ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సిందే.



# సమాజం పట్ల బాధ్యత గా పని చేయాలి

## పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం, నవంబర్ 30, మహా** సమాజం పట్ల ప్రతి ఒక్కరూ భాధ్యతతో పనిచేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. ఖమ్మం జిల్లాకు ఎంపికై తొమ్మిది నెలల శిక్షణ పూర్తి చెసుకొని ఖమ్మం కమిషనరేట్ కు రిపోర్ట్ చేసిన159 మంది సివిల్ ,ఏఆర్ ట్రైనీ కానిస్టేబుళ్లతో పోలీస్ కమిషనర్ సమావేశం అయ్యారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జరిగిని ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ విద్యవంతులైన మీరందరూ చక్కని నిర్ణయంతో పోలీస్ శాఖ ను ఎంచుకొని సేవ చేసేందుకు పోలీస్ ఉద్యోగం చేరి తొమ్మిది నెలల కఠోర శిక్షణ పూర్తి చేసుకొని.. విధుల్లో చేరుతున్న కానిస్టేబుళ్లకు ముందుగా అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. నేరాల నియంత్రణ కోసం ప్రస్తుత పరిస్థితులలో అనేక సవాల్ పోలీసుల ముందు వున్నాయని గతంలో కంటే భిన్నంగా పోలిసింగ్ లో చాల మార్పులు వచ్చాయని అన్నారు. అందుకు అనుగుణంగా శిక్షణలో తర్ఫీదు పొంది వచ్చిన ట్రైనీ కానిస్టేబుళ్లు సమర్థవంతంగా ఎదుర్కోనేందుకు సిద్ధంగా వుండాలని అన్నారు.ముఖ్యంగా పోలీస్ శాఖలో వృత్తిపరంగా, వ్యక్తిగతంగా కూడా ఎల్లప్పుడూ క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. విధినిర్వహణలో ధైర్యంగా, నీతి నిజాయితీగా వ్యవహరించాలని అన్నారు. శిక్షణ సమయంలో అలవర్చుకున్న క్రమశిక్షణను రాబోయే రోజుల్లో కూడా అనుసరించాలని సూచించారు.అప్పగించిన భాధ్యతలు ఎలాంటి ఆరోపణలు లేకుండా సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రధానంగా ప్రజల రక్షణ మన భాధ్యత అని, వారి హక్కులను, ఆత్మగౌరవం భగం కలగకుండా ప్రజా సంబంధాలు మెరుగుపరుచుకోవాలని అన్నారు. నిత్యం పని వత్తిడి, ప్రతికూల పరిస్థితులలో భాధ్యతలు నిర్వహించాల్సి వుంటుంది కాబట్టి మంచి ప్రవర్తనను కలిగి ప్రజలకు సేవలందించాలని సూచించారు.



# 107.32 శాతం సమగ్ర సర్వే పూర్తి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- గ్రామీణ ప్రాంతంలో 108.36 శాతం.
- పట్టణ ప్రాంతంలో 104.26 శాతం.
- సర్వే చేసిన ఎన్యుమరేటర్ల ఆధ్వర్యంలో డేటా ఎంట్రీ

**ఖమ్మం, నవంబర్ -30, మహా:** ఖమ్మం జిల్లాలో శుక్రవారం తో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పూర్తయిందని, జిల్లాలో 107.32 శాతం సర్వే జరిపినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో 3 లక్షల 51 వేల 238 ఇళ్లకు గాను 3 లక్షల 80 వేల 616 ఇళ్లు సర్వే చేసి 108.36 శాతం పూర్తి చేసినట్లు, అలాగే పట్టణ ప్రాంతలో ఒక లక్ష 20 వేల 231 ఇళ్లకు గాను ఒక లక్ష 25 వేల 354 ఇళ్లు సర్వే చేసి 104.26 శాతం సర్వే పూర్తి చేసినట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో కలిపి 4 లక్షల 71 వేల 469 హౌస్ లిస్టింగ్ చేసి మొత్తం 5 లక్షల 5 వేల 970 ఇండ్ల సర్వే చేసి 107.32 శాతం సర్వే పూర్తి చేయడం జరిగిందని అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసే ప్రక్రియ జరుగుతున్నట్లు, జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 70 శాతం వరకు వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయడం జరిగిందని అన్నారు. సర్వే చేసిన ఎన్యుమరేటర్ల ఆధ్వర్యంలో డేటా ఎంట్రీ ప్రక్రియ జరుగుతుందని, సర్వే చేసిన ఎన్యుమరేటర్ పక్కన ఉండి ఆ వివరాలను ఆన్ లైన్ లో డేటా ఎంట్రీ ఆపరేటర్ చే నమోదు చేయిస్తున్నారని, ఎటువంటి పొరపాట్లు లేకుండా డేటా ఎంట్రీ ప్రక్రియ జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

# సీపీఎం మధిర డివిజన్ మహాసభ జయప్రదం చేయండి

**మధిర, నవంబర్ 30, మహా:** సీపీఎం పార్టీ మధిర డివిజన్ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి మంద సైదులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని మల్లారం గ్రామంలో మహాసభ నిర్వహించే ప్రాంతాన్ని స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. సీపీఎం పార్టీ మధిర నియోజకవర్గస్థాయిలో ఎర్రుపాలెం, మధిర, బోనకల్, చింతకాని, ముదిగొండ మండలాల నుండి సుమారుగా 500 మంది ఎంపిక చేయబడిన ప్రతినిధులతో మహాసభ నిర్వహించనున్నట్లు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు తెలియజేశారు. డిసెంబర్ 8వ తేదీన ఈ మహాసభ మల్లారం గ్రామంలో అత్యంత ఉత్సాహ పూరిత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా పార్టీ నిర్ణయించినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా భారీ ప్రదర్శన కళాకారుల కళారూపాలు, నృత్య రూపకాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామమంతా పార్టీ తోరణాలు, ఎర్రజెండాలతో అలంకరించనున్నట్లు గ్రామ సర్పంచ్ ఉపేంద్ర తెలియజేశారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా



సీపీఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ పోతేనేను సుదర్శన్, పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ నున్న నాగేశ్వరరావు, పార్టీ జిల్లా ఇతర నాయకులు ఈ మహాసభల్లో పాల్గొననున్నారన్నారు. ఏర్పాట్ల పరిశీలన కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి పడకంటి మురళి, తేలప్రోలు రాధాకృష్ణ, పార్టీ మల్లారం గ్రామం శాఖ కార్యదర్శి షేక్ ఉద్దండ సాహెబ్, గుండ్లపల్లి లక్ష్మీనారాయణ, షేక్ నాగులు మీరా, దస్తగిరి, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# కల్తీ దందా

## కన్నెత్తి చూడని అధికారులు



**ఖమ్మం, నవంబర్ 30, మహా:** ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు ఒక్కరోజు ముచ్చటగానే మిగిలిపోయాయి. రాష్ట్ర రాజధాని తర్వాత అత్యంత కలుషితమైన ఆహార పదార్థాల తయారీ అడ్డాగా ఖమ్మం కేంద్రం నిలిచింది. అటువంటి ఈ జిల్లా కేంద్రంపై ఫుడ్ సేఫ్టీ అధికారులు చుట్టం చూపుగా వచ్చిపోయినట్లు అయింది. నగరంలో జరుగుతున్న కల్తీ ఆహార పదార్థాలపై ఫిర్యాదుల మేరకు ఆకస్మిక తనిఖీలు చేపట్టినామని ప్రగల్భాలు పలికిన అధికారులు మరల జిల్లా కేంద్రం వైపు కన్నెత్తి కూడా చూడలేదు. ఉన్నట్లుండిగా జిల్లా కేంద్రంలోని పలు హెూటల్లు, రెస్టారెంట్లు, బేకరీ తదితర వాటిపై అధికారులు దాడులు చేసి ప్రజలు నివ్వరపోయే నిజాలను వెలుగులోకి తీసుకువచ్చారు. దీంతో సంతోషపడ్డ జిల్లా ప్రజలు ఫిర్యాదుల పరంపరను కొనసాగించారు. జిల్లా ప్రజల నుండి ఫిర్యాదులు వెళ్లినప్పటికీ మళ్లీ జిల్లా వైపు కన్నెత్తి కూడా చూడలేదు. అంతేకాకుండా జిల్లా కేంద్రంలో మామూళ్ల మత్తులో ఫుడ్ సేఫ్టీ అధికారులు ఫిర్యాదులను పట్టించుకునే పరిస్థితిలో కూడా లేరు అనేది జగమెరిగిన సత్యం. జిల్లా అధికారుల కనుసన్నల్లో కల్తీ వ్యవహారం జరుగుతున్నా తామేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు.

### సరిహద్దు జిల్లా కావడంతో..

ఖమ్మం జిల్లాకు రెండు తెలుగు రాష్ట్రాలకు సరిహద్దులు ఉండడంతో కల్తీ ఆహార పదార్థానికి అవసరమైన నిత్యావసర వస్తువులు నిరంతరం రవాణా జరుగుతూనే ఉంది. విజయవాడ, మచిలీపట్నం కేంద్రాలుగా చేసుకున్న దందా నిర్వాహకులు ఖమ్మంతోపాటు మిగిలిన ప్రాంతాలకు యథేచ్ఛగా నకిలీ ఆహార పదార్థాలను తరలిస్తున్నారు. ఖమ్మం నగరంలో పలు ప్రధాన రెస్టారెంట్లలో సైతం ఈ కల్తీ ఆహార పదార్థాలు ఆహార ప్రియులకు అంటకట్టడం విశేషం. గాంధీచౌక్, కమాన్ బజార్ కేంద్రాల్లో ఉన్న షాపులను కేంద్రాలుగా చేసుకొని వ్యాపారులు ఈ దందాను కొనసాగిస్తున్నారు. ఖమ్మంతోపాటు సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, కొత్తగూడెం తదితర ప్రాంతాలకు రాత్రి సమయంలో ఎవరికి అనుమానం రాకుండా టాటా ఏసీ, డీసీఎంలలో జిల్లా కేంద్రం నుంచి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సరుకులను నిరాటంకంగా తరలిస్తున్నారు. అధికారులకు ఎటువంటి అనుమానం రాకుండా ముందస్తుగానే మామూళ్లతో మభ్యపెట్టి ఈ తంతు కొనసాగిస్తున్నారు. రోజువారీగా కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతుందంటే ఆశ్చర్య పోవాల్సిన అవసరం కూడా లేదు. కల్తీ ఆహార పదార్థాల నివారణకు తూనికలు, కొలతలు, పౌర సరఫరాలు, కల్తీ నిరోధక శాఖ, విజిలెన్స్, వాణిజ్య పన్నుల శాఖ అధికారులు పూర్తి స్థాయిలో దృష్టి సారించలేకపోతున్నారు.

### కనిపించని నాణ్యత ప్రమాణాలు..

తయారీదారులు కనీస నాణ్యత ప్రమాణాలు పాటించడంలేదు. ఆయా ఆహార పదార్థాలపై తయారీ తేదీ, ఎంత కాలంలోగా వినియోగించాలనే వివరాలను ముద్రించకుండానే విక్రయిస్తున్నారు. సుగంధ ద్రవ్యాలు, నెయ్యి, డాల్డా, పోపు గింజలు, మసాల దినుసులు, పొడులు, పసుపు, కారం, తదితర వస్తువులతోపాటు పచ్చళ్లు, తదితర వస్తువులను పాలిథిన్ ప్యాకెట్లలో ప్యాక్ చేసి హెూల్‌సెల్, రిటైల్ షాపులకు సరఫరా చేస్తున్నారు. ఆయా షాపుల నుంచి దుకాణాల ద్వారా వినియోగదారులకు చేరుతున్నాయి. పాలల్లో డిటెర్జంట్ పొడి, యూరియా, గంజి కలిపి కల్తీ చేస్తున్నారు. తేనెలో పంచదార, బెల్లం పాకం కలుపుతున్నారు. ఐస్క్రీంలో వాషింగ్ పౌడర్‌లు, పండ్లపై మైనంను పూతగా పూస్తున్నారు. ఉప్పులో సుద్దపొడి కల్తీగా వాడుతున్నారు. ఎండబెట్టిన బొప్పాయి గింజలను మిర్యాలుగా కనిపించేందుకు వ్యాక్‌ఆక్సైడ్‌ను కలిపి ఎండలో ఆరబెట్టి కల్తీ చేస్తున్నారు. పసుపులో తౌడు, టీపొడిలో రంపపు పొట్టుతోపాటు కారంపొడిలో కాల్చిన ఇటుకల పొడిని కల్తీగా వాడుతున్నారు. గసగసాల్లో గోధుమ రవ్వ, చెక్కరలో బియ్యం రవ్వను కలుపుతున్నారు. చైనీస్ వంటకాలు ఉపయోగించే రకరకాల పదార్థాలను కల్తీ చేసి గుట్టు చప్పుడు కాకుండా విక్రయిస్తున్నారు.

### లైసెన్స్ లేకుండానే తయారీ, సరఫరా

ఆహార పదార్థాల నాణ్యత ప్రమాణాలు పర్యవేక్షించేందుకు ఆహార నాణ్యత, ప్రమాణాల చట్టం 2006ను అనుసరించి ఎఫ్ఎస్ఎస్ఏఐ (ఫుడ్ సేఫ్టీ, స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా) నియంత్రణ సంస్థను భారత ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఎలాంటి ప్యాకేజీ ఆహార పదార్థాలను ఉత్పత్తి, మార్కెటింగ్ చేయాలన్నా సంస్థ నుంచి లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుంది. ఆహార తయారీదారులు ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్సులు లేకుండానే తయారు చేసి విక్రయిస్తున్నారు. వంట నూనెలు నియంత్రణ చట్టం 1947, నిత్యావసర సరుకుల చట్టం 1955, ఆహార కల్తీ నిరోధక చట్టం 1954, పాల ఉత్పత్తుల నియంత్రణ చట్టం 1992, తదితర చట్టాలు ఉన్నప్పటికీ కల్తీలను అరికట్టలేకపోతున్నారు.

### అనారోగ్యాల బారిన పడుతున్న ప్రజలు

ఆహార కల్తీ ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఇలాంటి ఆహార పదార్థాలు ఎక్కువ కాలం తీసుకోవడం శరీరానికి హానీకరం. కల్తీ ఆహార పదార్థాల్లో హానీకరమైన రంగులు, రసాయనాలు వాడడం వల్ల ప్రాణాంతక కేన్సర్‌కు కారణమవుతాయి. మరికొన్ని కల్తీ ఆహార పదార్థాల వల్ల గుండె, మూత్రపిండాలు, కాలేయం పాడై ప్రాణాంతకంగా మారుతాయి. కల్తీ వల్ల విరేచనాలు, కడుపునొప్పి, కీళ్ల నొప్పులు కలుగుతాయి. కొన్ని కల్తీ ఆహార పదార్థాల వల్ల మెదడు కూడా దెబ్బతినే అవకాశం ఉంది. కల్తీ ఆహార పదార్థాలను ఆకర్షణీయంగా, రుచిగా తయారు చేయడానికి ఎన్నో రసాయనాలను కలుపుతున్నారు. కల్తీ ఆహార పదార్థాల్లో అల్యూమినియం, పొటాషియం ఎక్కువ మొత్తంలో ఉండడం వల్ల మెదడు, ఎముకలు దెబ్బతింటాయి. జీర్ణాశయం దెబ్బతిని అల్సర్‌కు కారణమవుతాయి. కల్తీ ఆహారం వల్ల చర్మంపై దద్దులు, మచ్చలు ఏర్పడే అవకాశం ఉంటుంది.



### మరిన్ని తనిఖీలు అవసరం

గత నెలలో ఫుడ్ సేఫ్టీ అధికారులు ఖమ్మం నగరంలో తనిఖీలు చేసి హరి స్వీట్స్, విజయ లక్ష్మి వంటకాలు ఇంకా ఎన్నో నకిలీ తయారీ కేంద్రాల్లో దాడులు చేసి నోటీసులు ఇచ్చారు. అటు తరువాత జిల్లా వైపు కన్నెత్తి చూడలేదు. ఈ క్రమంలో ఫ్యూడ్ సెఫ్టీ అధికారులకు మరిన్ని ఫిర్యాదులు వెళ్లాయి. రాష్ట్ర తనిఖీ బృందం వాట్సాప్ నెంబర్ ఇవ్వడంతో జిల్లాలో జరుగుతున్న కల్తీ దందాపై అడ్రెస్స్ లతో సహా సమాచారం ఇచ్చారు. కానీ, కల్తీ నిరోధక శాఖ, విజిలెన్స్ అధికారులు ఇంకా జిల్లాలో అడుగుపెట్టలేదు. రోజురోజుకు కల్తీ దందా పెరుగుతున్న క్రమంలో ప్రభుత్వం ఏ చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి.

# విలేకరిపై కేసు నమోదు

- డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయంలో వాగ్వాదం
- అసభ్య ప్రవర్తనపై ఫిర్యాదు

**రఘునాథపాలెం, నవంబర్ 30, మహా:** డిప్యూటీ డైరెక్టర్ తో అసభ్యంగా ప్రవర్తించిన ఓ విలేకరిపై శనివారం రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. డిప్యూటీ డైరెక్టర్ ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న నారి విజయలక్ష్మి రఘునాథపాలెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మధ్యాహ్నం 2 గంటల సమయంలో వెంకటేశ్వర్లు అనే వ్యక్తి మరో వ్యక్తితో కలిసి ఆమె కార్యాలయానికి వచ్చారని, తాము విలేకరులమని పరిచయం చేసుకుని, ప్రకటన రూపంలో పదివేల రూపాయల డిమాండ్ చేసినట్లు ఆమె ఆరోపించారు. డిమాండ్‌ను తిరస్కరించడంతో, వారు వాగ్వాదానికి దిగినట్లు, అసభ్యంగా ప్రవర్తించినట్లు ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. వారి ప్రవర్తన కారణంగా విధులకు అంతరాయం కలిగిందని ఆమె వాపోయారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఇన్‌స్పెక్టర్ మహ్మద్ ఉష్మాన్ షరీఫ్ తెలిపారు.

# ఘనంగా అష్టలక్ష్మీ ఉత్సవాలు



**ఖమ్మం సిటీ, నవంబర్ 30, మహా:** నగరంలోని గాంధీ చౌక్ శ్రీ వినాయక దేవాలయ మండపంలో అష్టలక్ష్మి వైభవ దీపిక దశాబ్ది ఉత్సవాలను ఎంతో వైభవంగా నిర్వహించారు. లోక కళ్యాణార్థం విశ్వరూప దర్శన కార్యక్రమానికి భక్తుల నుండి విశేష ఆదరణ లభించింది. ఈ సందర్భంగా విష్ణు సహస్రనామం, వెంకటేశ్వర గానామృతం, సౌందర్యలహరి వంటి కార్యక్రమాలు భక్తుల హృదయాలను ఆకట్టుకున్నాయి. పేదల కోసం సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు అన్నప్రసాద వితరణ కూడా జరిగి, ఉత్సవం సామాజిక స్పృహకు దోహదపడింది. ఈ పూజా కార్యక్రమంలో భక్తులు, ఖమ్మం అసెంబ్లీ ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, 3 టౌన్ ఏరియా కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్, బిజ్జాల దుర్గ, గెల్ల కృష్ణవేణి,



కొదుమూరి రాజేశ్వరి, పెనుగొండ జయ, మేళ్లచెరువు శ్రావణి, పైడిమర్రి దేవసేన, లలిత, శశికళ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలపై అలరించిన ప్రదర్శనలు



**కొత్తగూడెం, నవంబర్ 30, మహా:** జిల్లా కేంద్రంలోని ప్రకాశం స్టేడియంలో శనివారం ప్రజాపాలన ప్రజా విజయో త్సవాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు అంతడుపుల నాగరాజు బృందం స్కిట్, కళాజాత ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఏడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన పథకాలపై కళాకారుల ప్రదర్శన ఆకట్టుకుంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై నాటక, నృత్యాల రూపంలో ప్రదర్శించారు. రైతులకు, మహిళా సంఘాలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. తెలంగాణ కీర్తి ప్రతిష్టలను ఇనుమడింపజేసిన కవులు కళాకారుల త్యాగాలను నృత్యాల రూపంలో తెలిపారు. తెలంగాణ కోసం ప్రాణ త్యాగాలు చేసిన మహానుభావుల పోరాటాలను జానపదాల ద్వారా వివరించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు అవగాహన కల్పించేలా చక్కటి కళజాత ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో పలు శాఖలకు చెందిన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పదవీ విరమణ చేసిన ఉద్యోగికి సన్మానం

**సత్తుపల్లి, నవంబర్ 30, మహా:** సత్తుపల్లి జేవీఆర్ఓసీలో ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో సింగరేణి సంస్థలో సుమారు 34 సంవత్సరాలుగా విధులు నిర్వర్తించి శనివారం పదవీ విరమణ చేసిన మహమ్మద్ అఫ్జల్(ఈపీ ఆపరేటర్), ఆర్. కృష్ణంరాజు(సర్వే మజ్దూర్), ఉద్యోగులను ఐ.ఎన్.టి.యు.సి ఇంచార్జ్ ఫిట్ సెక్రటరీ ఐ.వి రెడ్డి ఆధ్వర్యంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని అభినందన జ్ఞాపికను అందజేసి పూలమాలలతో , శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఫ్జల్, కృష్ణంరాజు గత 34 ఏళ్ల క్రితం సింగరేణి సంస్థలో నియామకమై క్రమశిక్షణతో విధులు నిర్వహించి సంస్థ పురోభివృద్ధికి సహకరించారని వారిని అభినందించారు. సింగరేణి సంస్థలో ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి సెంట్రల్ కమిటీ నాయకులు జె.రాజేశ్వరరావు, బ్రాంచ్ నాయకులు కాసర్ల సమ్మయ్య, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ సురేష్, అశోక్, రామస్వామి, చంద్రశేఖర్, తిరుమలరావు, చాంద్, మురళి, రాజశేఖర్, బాలకృష్ణ, రఫీ, కుమారస్వామి, శ్రీనివాసరావు, రాము, కాల్వల శ్రీనివాస్, సత్యనారాయణ, భూక్య రమేష్, మోహన్ రావు, కట్ట కృష్ణ, కాజా, రమేష్ ఇతర ముఖ్య నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.





# ఎమ్మెల్సీ తాతా, ఎంపీ వద్దిరాజు పరామర్శ

**ఖమ్మం రూరల్, నవంబర్ 30, మహా:** అమెరికాలో దుండగుల కాల్పుల్లో అకాలమరణం చెందిన నూకారపు సాయి తేజ కుటుంబ సభ్యులను ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పరామర్శించారు. సాయి తేజ మృతదేహాన్ని ఖమ్మానికి తీసుకుని వచ్చేందుకు అన్ని ఏర్పాట్లు చేయవలసిందిగా తానా నాయకులైన అంజయ్య చౌదరి లావు, శ్రీనివాస్ లావు, కిరణ్ కొత్తపల్లి, హేమ కానూరుని వారు కోరారు. సాయి తేజ మృతదేహాన్ని తీసుకొచ్చేందుకు సహకరించవలసిందిగా తానా టీం స్క్వేర్ సభ్యులను వారు ఫోన్ చేసి కోరారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు.



# ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం

**సత్తుపల్లి, నవంబర్ 30, మహా:** రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్ ఘటనలపై రాష్ట్ర ప్రభుత్వం వైఖరిని నిరసిస్తూ సత్తుపల్లి ఏఐఎస్ఎఫ్ మండల సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలు బంద్ నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి శివ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో, గురుకులాలలో, ఆశ్రమ పాఠశాలల్లో, కేజీబీవీపీ హాస్టల్స్ లో జరుగుతున్న ఫుడ్ పాయిజన్ కు సంబంధించి విద్యార్థులు సమస్యలు ఎదుర్కొంటున్నా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని విడనాడి ఫుడ్ పాయిజన్ సంఘటనలపై విచారణ జరిపించాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సునీల్, రాజేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

Follow: @ANNTELUGU
01-12-2024
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# జిల్లాలో మంత్రి తుమ్మల మూడు రోజుల జిల్లా పర్యటన

**ఖమ్మం, నవంబర్ 30, మహా:** రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు డిసెంబర్ 1 నుండి 3 వరకు మూడు రోజులపాటు జిల్లాలో పర్యటించనున్నారు. డిసెంబర్ 1న ఉదయం 7-30 గంటలకు హైదరాబాద్ నుండి బయలుదేరి 10. 30 గంటలకు ఖమ్మం చేరుకొని చెరుకూరి గార్డెన్స్, మధ్యాహ్నం 12 గంటలకు కల్లూరు, రాత్రి 9 గంటలకు ఖమ్మం పంపింగ్ వెల్ రోడ్డులో ప్రైవేట్ కార్యక్రమాలలో పాల్గొంటారు. డిసెంబర్ 2న ఉదయం 9.30 గంటలకు రఘునాధపాలెం మండలం శివాయిగూడెం, 10 గంటలకు ఉదయ్ నగర్, 10.30 గంటలకు మంచుకొండ గ్రామాలలో పర్యటించి సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. డిసెంబర్ 3న ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి డివిజన్ 8, వైయస్సార్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, డివిజన్-44, శ్రీరామ్ నగర్ లో రైతు బజార్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు.

## విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలి




**మధిర, నవంబర్ 30, మహా:** ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మధిర మం డల పట్టణ వ్యాప్తంగా శనివారం నిర్వహించిన ప్రభుత్వ పాఠశాలలో బంద్ కార్యక్రమం విజయ వంతమైం ది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ .. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేకపోవడం వల్ల అనేకమైనటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఫుడ్ పాయిజన్ ఘటనలపై పూర్తిస్థాయిలో దర్యాప్తు జరపాలన్నారు. విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధిర డివిజన్ నాయకులు క్రాంతి, సాయి, మణికంఠ కుమార్, ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీవిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా 2కే రన్

**ఖమ్మం, 30 నవంబర్:** రాష్ట్ర క్రీడా శాఖ ఆదేశాల మేరకు "ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు"లో భాగంగా ఆదివారం ఖమ్మంలో 2కే రన్ నిర్వహించబడుతుంది. ఈ 2కే రన్ ఉదయం 7 గంటలకు సర్దార్ పటేల్ స్టేడియం నుండి ప్రారంభమై, జిల్లా పరిషత్ సెంటర్ వరకు చేరుకుని, తిరిగి సర్దార్ పటేల్ స్టేడియం వద్ద ముగిసేలా ఉంటుందని జిల్లా యువజన , క్రీడల అధికారి తెలిపారు.

# ఆధునిక సిలబస్‌తో విద్యాబోధన

## ఐసిడిఎస్ ఆర్జెడి ఝాన్సీ లక్ష్మీబాయి

**కల్లూరు నవంబర్ 30(మహా) :** అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు ఆటపాటలతో ఆధునిక సిలబస్ తో రూపొందించిన విద్యా బోధన నిర్వహిస్తున్నామని ఆర్జెడి ఝాన్సీ లక్ష్మీబాయి అన్నారు.కల్లూరు ప్రాజెక్ట్ సిడిపిఓ నిర్మలా జ్యోతి ఆధ్వర్యంలో కల్లూరు పట్టణములోని 10,12, ఖాన్ ఖాన్ పేట 2,అంగన్వాడి కేంద్రాల్లో కల్లూరు సెక్టార్ సూపర్వైజర్ సంధ్యారాణి పేరువంచ సెక్టార్ సూపర్వైజర్ భవాని పర్యవేక్షణలో అంగన్వాడీ టీచర్లు రూపొందించిన కార్నర్స్ ను పరిశీలించి చిన్నారులతో సరదాగా గడిపారు.ఫ్రీ స్కూల్ విద్యా బోధన,కార్నర్స్,రిజిస్టర్లు పరిశీలించిన అనంతరం ఝాన్సీ లక్ష్మీబాయి మాట్లాడుతూ 2023- 24 విద్యా సంవత్సరం నుంచి నవీకరించిన పూర్వ ప్రాథమిక విద్య సిలబస్ తో రూపొందించిన ఆధునిక విద్యాబోధన జరుగుతుందని,ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా కార్యక్రమాలు ర్వహిస్తున్నామన్నారు.చిన్నపిల్లలకు అర్థమయ్యే విధంగా జంతువులు,పక్షుల పై రూపొందించిన కథలు,పొడుపు కథలతో,ఆట వస్తువులతో ప్రైవేట్ ప్లే స్కూల్స్ దీటుగా క్రమశిక్షణ కలిగిన విద్యాబోధన జరుగుతుందన్నారు.గర్భిణీలు,బాలింతలు,చిన్నా రులు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుం టామన్నారు.గర్భిణిగా గుర్తించిన దగ్గర్నుంచి



అంగనవాడి కేంద్రాల్లో పేరు నమోదు చేసుకుని అందించే పోషక విలువలు కలిగిన ఆహారం, వ్యాధి నిరోధక టీకాలు,సలహాలు సూచనలు పాటించి,ప్రభుత్వ హాస్పిటల్లోనే ప్రసవాలు జరగాలన్నారు.మన సంస్కృతి,సాంప్రదాయాలు, ఆరోగ్య సూత్రాలు తెలియజేసే విధంగా సామూహిక సీమంతాలు, అక్షరాభ్యాసాలు, అన్నప్రాసనలు నిర్వహిస్తున్నామన్నారు. అంగన్వాడి టీచర్లు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహారాన్ని స్వయముగా తయారు చేసి ప్రదర్శించిన ఆహార పదార్థాలను తీసుకొని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్నారు. వ్యక్తిగత,పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధులు దరి చేరకుండా ఉంటాయన్నారు. అంగన్వాడి కేంద్రాల పనితీరుపై పూర్తి సంతృప్తిని వ్యక్తపరిచారు. పెనుబల్లి సెక్టార్ మీటింగ్లో టీచర్లకు యాప్ లపై తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో,టీచర్లు సావిత్రి, రాజకుమారి,లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలో 104 వాహనాల వేలం

**ఖమ్మం సిటీ, నవంబర్ 30, మహా.** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో 104 వాహనాల వేలం ఈనెల 3వ తేదీ న ఖమ్మం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ఆవరణంలో నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి.కళావతి బాయి తెలిపారు. వేలంలో స్వరాజ్ మస్తా కంపెనీకి చెందిన 2008 మోడల్ 11 వాహనాలు ఉంటాయని ఆమె పేర్కొన్నారు. వేలంలో పాల్గొనదలచిన వారు లక్ష రూపాయల డిమాండ్ డ్రాఫ్ట్ , చెక్కను ఖమ్మం వైద్య ఆరోగ్యశాఖ పేరిట డిపాజిట్ చేయాలని సూచించారు. వివరాలకు ఆసక్తిగల వారు 9618954224 నెంబరులో గాని , కలెక్టరేట్‌లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని డాక్టర్ కళావతి బాయి తెలిపారు.




# ఘనంగా రైతు పండుగ సంబరాలు

**కల్లూరు నవంబర్ 30(మహా):** తెలంగాణ వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతు పండుగ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని కొర్లగూడెం గ్రామంలోని రైతు వేదికలో రైతు పండుగ సంబరాల కార్యక్రమాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్,వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కొర్లగూడెం రైతు వేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డి,మంత్రుల చిత్రపటాలకు మార్కెట్ ఛైర్మన్,వ్యవసాయ శాఖ,కాంగ్రెస్ మండల నాయకులు,రైతులు పూలా బీషేకం, పుష్పాభిషేకం చేశారు.అనంతరం మహబూబ్ నగర్ జిల్లా నుంచి ప్రసారమవుతున్న సీఎం రేవంత్ రెడ్డి రైతుల పండుగ కార్యక్రమాన్ని మార్కెట్ ఛైర్మన్,వ్యవసాయ శాఖ, కాంగ్రెస్ నాయకులు,రైతులతో కలిసి వీక్షించారు.కాంగ్రెస్ అంటేనే పేద ప్రజల,రైతుల పక్షపాతి అని, ప్రకటించిన సంక్షేమ పథకాలతో సంబంధం లేకుండా ప్రజావసరాలకు అనుగుణంగా సంక్షేమ పథకాలను ఏర్పాటు చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తుకు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ భాగం నిరజా ప్రభాకర్ చౌదరి,ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్ రావు,కాంగ్రెస్ నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి,మండల వ్యవసాయ శాఖ



అధికారిణి రూప, ఎంపీఓ సురేష్ బాబు,సీఈవో కృష్ణారావు,మురళి,మట్టా రామకృష్ణ,ఏనుగు సత్యంబాబు, మాజీ ఎంపీటీసీ అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగనబోయిన పుల్లారావు,జిల్లెల్ల కృష్ణారెడ్డి,ఆల్లకుంట నరసింహారావు, తాళ్ల వెంకటేశ్వరావు,దామాల రాజు,ఎం.విజయ రావు,బైర్ల కాంతారావు, బొల్లెపోగు రవి,కిషోర్,కర్నాటి వెంకటరెడ్డి,కనకపుడి జయరాజు,కుంచాల గురవయ్య, పరిగడుపు వెంకటేశ్వర్లు, ముత్తయ్య,కార్యకర్తలు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.